


దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 92 బుధవారం 2-04-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..


# ఆ భూములు సర్కారువే..

## వాటిపై పూర్తి చట్టబద్ధమైన హక్కులు మాకే...

**మంత్రులు, పర్యావరణవేత్తలతో ముఖ్యమంత్రి సమీక్ష**

**యూనివర్సిటీ ఇంచు భూమినీ ప్రభుత్వం గుంజుకోలేదు**

**కొంతమంది కోసం రాష్ట్ర సంపదను తాకట్టు పెట్టం: భట్టి**



**తొలి సమయంహైదరాబాద్, ఏప్రిల్ 1:** కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిపై ప్రతిపక్షాలు, విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్షించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కోదండరామ్, ప్రొఫెసర్ హరగోపాల్, పర్యావరణవేత్త నర్సింహారెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అధికారులు తదితరులు సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివాదానికి కారణమైన భూమిపై కూలంకషంగా చర్చ జరిగింది. అటు ప్రభుత్వం, ఇటు హెచ్‌సీయూ అధికారులు భూమికి సంబంధించి తమ వద్ద ఉన్న రికార్డులు, పత్రాల ఆధారంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆ భూమిపై పూర్తి హక్కులు తమకే ఉన్నాయని ప్రభుత్వం వాదనలు వినిపించింది. అక్కడ అభివృద్ధి పనులు చేపడితే ఉద్యోగ కల్పనకు పెద్దఎత్తున అవకాశాలు ఉంటాయని స్పష్టం చేసినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. మరోవైపు, అడవి అనగల అన్ని అర్హతలు ఆ ప్రాంతానికి ఉన్నాయని, ప్రస్తుతం ఉన్నట్లుగానే ఆ స్థలాన్ని ఉండనివ్వాలని హెచ్‌సీయూ అధికారులు, పర్యావరణవేత్తలు ప్రభుత్వానికి సూచించారు. అయితే, భూమిపై పూర్తి హక్కులు తమకే ఉన్నాయనే విషయాన్ని స్పష్టం చేసిన ప్రభుత్వం.. తమ అభీష్టం మేరకే ముందుకు వెళతామన్న విషయమై ఎలాంటి స్పష్టమైన నిర్ణయం వెలువర్చలేదు. అన్ని అంశాల్ని పరిగణనలోకి తీసుకుని తదుపరి అడుగు వేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత రెండు రోజులుగా ఈ భూమికి సంబంధించి ఆందోళనలు, ప్రతిపక్షాల విమర్శల నేపథ్యంలో ఈ సమావేశం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. సమావేశంలో చర్చించిన అంశాల ఆధారంగా ప్రభుత్వం తదుపరి చర్యలు చేపట్టనుంది.

**400 ఎకరాలను అన్యాక్రాంతం కాకుండా కాపాడాం**

కంచ గచ్చిబౌలిలోని సర్వే నంబర్ 25లో ఉన్న 400 ఎకరాల భూమి అన్యాక్రాంతం కాకుండా, ప్రభుత్వం న్యాయపరంగా కొట్లాడి సాధించుకున్నదని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ, ప్రజా విజయమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ఆ భూమిని పూర్తిగా గాలికొదిలేసిందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డితో సమీక్ష తర్వాత మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌లతో కలిసి సచివాలయంలో ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించి, భూమికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. “హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి సంబంధించి ఇంచు భూమిని కూడా మా ప్రభుత్వం గుంజుకోలేదు. కంచ గచ్చిబౌలిలోని సర్వే నంబర్ 25లో ఉన్న 400 ఎకరాలు యూనివర్సిటీకి సంబంధించినది కాదు. ఈ భూమిని ప్రభుత్వం లాక్కుని ప్లాట్లు చేసి, విక్రయించుకుంటోందంటూ ప్రచారం జరుగుతోంది. ఈ భూమి మాదేనని హెచ్‌సీయూ భావిస్తోంది. కానీ, 2004 జనవరి 31న అప్పటి టీడీపీ ప్రభుత్వం ఈ భూమిని బిల్లీరావు ప్రాతినిధ్యం వహించిన ఐఎంజీ ఫ్లోరిడాకు చెందిన ఐఎంజీ భారత్ అనే క్రీడా నిర్వహణ సంస్థకు కేటాయించింది. దానికి బదులుగా గోపనపల్లిలోని సర్వే నంబర్లు 36, 37ల్లోని 397 ఎకరాలను యూనివర్సిటీకి బదలాయించింది. దీనిపై అప్పటి వర్సిటీ రిజిస్ట్రార్, శేరిలింగంపల్లి ఎమ్మార్వో సంతకాలు చేశారు. అయితే, ఐఎంజీ భారత్ అక్కడ ఎలాంటి అభివృద్ధి కార్యకలాపాలను ప్రారంభించకపోవడంతో 2006 నవంబరు 21న అప్పటి వైఎసఆర్ ప్రభుత్వం ఆ కేటాయింపును రద్దు చేసింది. దీనిపై ఐఎంజీ భారత్ హైకోర్టులో సవాల్ చేసింది. ఈ రిట్ పిటిషన్‌పై అప్పటి ముఖ్యమంత్రులు రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్‌కుమార్ రెడ్డి న్యాయస్థానంలో సీనియర్ అడ్వకేట్లను నియమించి ప్రభుత్వ వాదనలు వినిపించేలా చేశారు. కానీ, అస్తిత్వం, ఆత్మగౌరవం కోసం దశాబ్దాలుగా పోరాటం చేసి తెచ్చుకున్న తెలంగాణలో అధికారంలోకి వచ్చిన గత పాలకులు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోని ఈ భూమిని తిరిగి స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు చేయలేదు. పదేళ్లపాటు అధికారంలో ఉండి కూడా ఆ భూమిని పట్టించుకోకుండా గాలికొదిలేశారు. కోట్లాది రూపాయల విలువైన ఈ భూమి ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉంటే.. దానిని తమ చేతుల్లోకి తెచ్చుకోవచ్చన్న కుట్ర చేశారు. అందుకే న్యాయస్థానంలో కొట్లాడలేదు. కానీ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విలువైన భూమిని రాష్ట్ర సంపద, ప్రజల ఆస్తిగా భావించి, స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించింది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన క్యాబినెట్ సమావేశమై భూమి స్వాధీనానికి న్యాయ పోరాటం చేయాలని యోచించింది.



## కాంగ్రెస్ పాలనలో రైతుల కళ్లల్లో నీళ్లు

**ఇలాంటి దుస్థితి వస్తుందనుకోలేదు**

**రజతోత్సవ సభపై వరంల్ నేతలో కేసీఆర్ చర్చ**



**తొలి సమయం గజ్వేల్,ఏప్రిల్1:** కాంగ్రెస్ పాలన అంటేనే వింతైన పాలన అని.. రాష్ట్రంలో మార్పు కోరుకున్న రైతుల కళ్లలో కన్నీళ్లే మిగిలాయని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని.. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజానీకానికి మనోధైర్యం ఇచ్చే విధంగా బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఉండాలని అన్నారు. వరంగల్ బహిరంగ సభ తర్వాత గ్రామ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీ కమిటీలు వేసి.. ఆ తర్వాత శిక్షణ తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. భారాస రజతోత్సవ సభ కోసం జనం ఆతృతతో ఎదురుచూస్తున్నారని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. పార్టీ బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తారని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నేతలతో కేసీఆర్ మంగళవారం సమావేశమయ్యారు. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఎల్కతుర్తిలో బహిరంగ సభకు భూమిపూజ చేయనున్నట్లు కేసీఆర్ వెల్లడించారు. సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు– చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశర చేశారు. కాంగ్రెస్ పాలన వింతంగా ఉందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. మార్పు కోరుకున్న రైతుల కళ్లల్లో కన్నీళ్లే మిగిలాయన్నారు. రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా తాను ఊహించలేదని చెప్పారు. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## పేదల ఆత్మగౌరవం పెంచేలా సన్నబియ్యం పంపిణీ

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**




**నల్లగొండ,ఏప్రిల్1:** పేద ప్రజల ఆహార భద్రతను మెరుగుపరిచేందుకు సన్న బియ్యం పంపిణీ సాహసోపేత నిర్ణయమని తెలంగాణ మునిసిపల్ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లాలో మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ పథకం వల్ల పేదల ఆత్మగౌరవం పెరుగుతుందని పేర్కొన్నారు. పేదలకు మెరుగైన ఆహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరించిందని ఆయన వివరించారు. గత ప్రభుత్వాలు రేషన్ కార్డుల పంపిణీ విషయంలో పూర్తిగా విఫలమయ్యాయి. రేషన్ షాపులను నిర్వీర్యం చేయడంతోపాటు–, పేదలకు నాణ్యమైన ఆహారం అందించడంలో విఫలమయ్యాయని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం తాజాగా తీసుకున్న ఈ నిర్ణయం పేదలకు లబ్ధి చేకూర్చే గొప్ప అడుగు అని తెలిపారు.

## నేడు వక్ఫ్ బిల్లుపై సమగ్ర చర్చ

**బిఎసి సమావేశం నుంచి కాంగ్రెస్ వాకౌట్**

**ఎంపిలకు విప్ జారీ చేసిన బిజెపి**



**న్యూఢిల్లీ,ఏప్రిల్1:** నేడు వక్ఫ్ బిల్లుపై సమగ్ర చర్చ జరుగనున్న నేపథ్యంలో నిర్వహించిన బిఎసి సమావేశం నుంచి కాంగ్రెస్ వాకౌట్ చేసింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా బావిస్తున్న వక్ఫ్ సవరణ బిల్లు బుధవారంనాడు పార్లమెంటు– ముందుకు రాబోతున్న తరుణంలో.. బిజెపి తన ఎంపిలకు విప్ జారీచేసింది. ఈ బిల్లుకు ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే ఉభయ సభల ఆమోదం లభించేలా చూసేందుకు అధికార పార్టీ పట్టుదలగా ఉంది. పలు కారణాలతో విపక్షాలు విభేదిస్తున్న క్రమంలో బిల్లును ఈనెల 2న లోక్‌సభలో ప్రవేశపెడుతున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. స్పీకర్ దీనిపై చర్చకు 8 గంటలు కేటాయించాలని నిర్ణయించారు. అనంతరం ఓటింగ్ ఉంటుంది. ఈ నేపథ్యంలో తమ ఎంపీలకు బీజేపీ మూడులైన్ల విప్ జారీ చేసింది. ఎంపీలంతా బుధవారంనాడు తప్పనిసరిగా సభకు హాజరుకావాలని, రోజంతా ఉండాలని, ప్రభుత్వ వైఖరికి బాసటగా నిలడాలని పార్టీ ఎంపీలను బీజేపీ కోరింది. కాగా, వక్ఫ్ బిల్లుపై చర్చా సమయం, పార్టీలకు సంఖ్యాబలం ఆధారంగా సమయం కేటాయింపుపై చర్చించేందుకు బీఏసీ సమావేశానికి బీజేపీ మంగళవారంనాడు పిలుపునిచ్చారు. బిల్లుపై చర్చకు 8 గంటలు కేటాయించాలని బీఏసీలో నిర్ణయించారు. అయితే 12 గంటల సేపు చర్చించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. దీనిపై తీవ్ర వాగ్వాదం చోటుచేసుకోవడంతో సమావేశం నుంచి విపక్షాలు వాకౌట్ చేశాయి. వక్ఫ్ సవరణ బిల్లు–2024ను బుధవారంనాడు ప్రశ్నోత్తరాల సమయం అనంతరం లోక్‌సభలో ప్రవేశపెడతారని, దీనిపై 8 గంటలసేపు చర్చ జరపాలని బీఏసీ సమావేశం నిర్ణయించిందని, అవసరాన్ని బట్టి సమయం పొడిగించే వీలుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. సభలో చర్చను తాము కోరుకుంటున్నామని, ప్రతి రాజకీయ పార్టీకి తమ అభిప్రాయాన్ని చెప్పే హక్కు ఉంటుందని, సవరణ బిల్లుపై ఏ పార్టీ ఎలాంటి వైఖరి తీసుకుందో ప్రజలు కూడా తెలుసుకోవాలని అనుకుంటారని చెప్పారు.

## ఢిల్లీ చేరుకున్న చిలీ అధ్యక్షుడు

**ప్రధాని మోడీతో భేటీ**



**న్యూఢిల్లీ,ఏప్రిల్1:** చిలీ అధ్యక్షుడు గాబ్రియేట్ బోరిక్ ఫాంట్ భారత్ పర్యటనలో భాగంగా ఢిల్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో భారత ప్రధాని మోడీని ఆయన కలిశారు. ఇరు దేశాల నేతలు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ వెల్లడించారు.కాగా, భారత్ పర్యటనలో భాగంగా ఫాంట్ ఢిల్లీలోని మహాత్మాగాంధీ రాజ్‌ఘాట్‌కు చేరుకుని గాంధీజీకి నివాళులర్పించారు. ఈ సందర్భంగా 'చిలీ మంత్రులు, పార్లమెంటు– సభ్యుల బృందం ఢిల్లీలోని మహాత్మాగాంధీ గౌరవార్థం నిర్మించిన రాజ్‌ఘాట్ వద్ద చేరుకుని ఆయనకు నివాళులర్పించాము. భారతదేశం ఆయన వారసత్వాన్ని గుర్తుచేస్తుంది. ఈ సందర్భంగా మేము ఉమ్మడి ఆసక్తులను పంచుకోవడమే కాదు.. మా ప్రజల భవిష్యత్తు కోసం గొప్ప అవకాశాలనే కాదు.. ప్రాథమిక విలువలను పంచుకున్నాము' అని ఫాంట్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.


# పేదల ఇండ్ల కూల్చివేతకు వెళ్లిన బుల్డోజర్లు

**మళ్లీ హెచ్‌సీయూ భూముల స్వాధీనానికి..**

**రేవంత్‌ది బుల్డోజర్ల పాలన అనటానికి ఇదే నిదర్శనం**

**ఎందుకు కాంగ్రెస్‌కు పాలన అప్పగించామని అన్నివర్గాల మనోవేదన**

**కాంగ్రెస్ పాలన తీరుపై కటీఆర్ ఆగ్రహం**



**తొలి సమయంహైదరాబాద్, మార్చి31:** అప్పుడు మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లు కూల్చిన రేవంత్, ఇప్పుడు హెచ్‌సీయూ భూములపై పడ్డాడని ఆయన పాలనలో కేవలం బుల్డోజర్లు తప్ప ఏమి కనిపించడం లేదని మాజీమంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. రాష్ట్ర పరిస్థితి చూస్తుంటే అసలు కాంగ్రెస్‌కు ఎందుకు పాలన అప్పగించామంటూ అన్నివర్గాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని విమర్శించారు. తొలుత పర్యావరణ పరిరక్షణ పేరుతో చాలా మంది పేదల ఇండ్లను కూల్చివేశారని మండిపడ్డారు. ఆ తర్వాత అభివృద్ధి పేరుతో గిరిజన గ్రామాలను వెంబడించారని.. బంజరు భూములు, బల్లులు కూడా గుడ్లు పెట్టవు అన్నారని.. ఇప్పుడు మీరు జంతువుల గూళ్ళను వెంటాడి సామూహిక హత్యలు చేస్తారంటూ మండిపడ్డారు. విధ్వంసం మీ ఏకైక నినాదం! మీ ఖజానాను దాఖలు చేయడమే ఏకైక నినాదం.. నేను మిమ్మల్ని అడుగుతున్నాను రేవంత్ రెడ్డి.. మీ బుల్డోజర్లు వారాంతంలో, రాత్రిపూట ఎందుకు నిరంతరాయంగా పనిచేశాయి.. మీరు కోర్టుకు ఎందుకు భయపడుతున్నారు? మీరు ఏమి దాచారు? అంటూ తీవ్రస్థాయిలో స్పందించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో హెచ్‌సీయూ భూముల్లో బుల్డోజర్లు చదును చేస్తుండడంతో అక్కడి అటవీ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో జింకలు అక్కడ ఏం జరుగుతుందో తెలియక ఆగమాగం అవుతున్నాయి. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియా వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. పెద్ద సంఖ్యలో అర్ధరాత్రి మోహరించిన బుల్డోజర్లతో నెమళ్లు అరుపులతో అటవీ ప్రాంతం దద్దరిల్లింది. ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. కంచె గౌచ్చిబౌలిలోని హెచ్‌సీయూ సమీపంలో ఉన్న 400 ఎకరాల భూమిని ఇటీవల కాంగ్రెస్ అమ్మేయాలని కాంగ్రెస్ సర్కారు నిర్ణయించింది. ఆ స్థలాన్ని చదును చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. ఈ క్రమంలోనే పెద్ద ఎత్తున బుల్డోజర్లను మోహరించారు. చదును చేయడాన్ని విద్యార్థులు అడ్డుకున్నారు. ఆ భూమి యూనివర్సిటీదేనని పేర్కొంటున్నారు. ప్రకృతి విధ్వంసాన్ని ఆపాలని.. అక్కడ ఉంటున్న జీవరాశిని కాపాడాలని విద్యార్థులతో పాటు పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

**మయన్మార్‌లో కొనసాగుతున్న**

## సహాయక చర్యలు

**2,719 మంది మృత్యువాత.. 441 మంది గల్లంతు**

**న్యూఢిల్లీ,ఏప్రిల్1:** మయన్మార్ భూకంప మృతుల సంఖ్య అంతకంతకూపెరుగుతోంది. శుక్రవారం భూకంపం సంభవించిన ప్రాంతంలో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరంగా సాగుతోంది. శిథిలాలను తొలగించినా కొద్ది మృతదేహాలు బయటపడుతున్నాయి. ఇప్పటివరకు 2,719 మంది మృతదేహాలను వెలికితీశారు. స్థానిక మీడియా తాజాగా ఈ విషయాన్ని వెల్లడించింది. మృతుల్లో 5 ఏళ్లలోపు చిన్నారులు 50 మంది ఉన్నారని తెలిపింది. మరో 4,521 మంది గాయపడ్డారని, ఇంకో 441 మంది ఆచూకీ లభ్యం కావాల్సి ఉందని పేర్కొంది. ఇప్పటికే సైనిక పాలన, అంతర్యుద్ధాలతో మగ్గిపోతున్న మయన్మార్‌పై గత శుక్రవానం సంభవించిన భూకంపం తీవ్ర ప్రభావాన్ని చూపించింది. భారీగా ప్రాణ, ఆస్తి నష్టానికి కారణమైంది. కొన్ని ప్రభావిత ప్రాంతాలకు సహాయక బృందాలు చేరుకోవడం కూడా కష్టంగా ఉంది. దాంతో శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటికి తీసుకురావడం ఆలస్యమవుతోంది. మాండలే వీధుల్లో మృతదేహాలు కుళ్లిపోతుండటంతో దుర్గంధం వెలువడుతోంది. మండుటెండలో ఉత్త చేతులతో, చిన్నచిన్న పారలతో శిథిలాలను తొలగిస్తూ ఎవరైనా ప్రాణాలతో ఉన్నారేమో తెలుసుకునేందుకు స్థానిక ప్రజలు ప్రయత్నిస్తు న్నారు. మాండలే ప్రాంతంలోనే ఓ ప్రీస్కూల్ కూలిపోవడంతో 50 మంది చిన్నారులు, ఇద్దరు టీ–చర్లు చనిపోయారని ఐరాస సిబ్బంది వెల్లడించారు. వివిధ దేశాల నుంచి వస్తోన్న సహాయక బృందాలు భూకంప ప్రాంతాలకు వెళ్లేందుకు ఆయా చోట్ల ప్రభుత్వ, తిరుగుబాటు– దళాల మధ్య జరుగుతోన్న ఘర్షణలు అవరోధంగా మారాయి. ఈ పరిణామాల మధ్య మృతుల సంఖ్య ఎంతకు చేరుతుందోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రభావిత ప్రాంతాల్లో ఆహారం, నీరు, షెల్టర్ తక్షణమే అందాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని సహాయక చర్యల్లో పాల్గొంటు–న్న బృందాలు పిలుపునిస్తున్నాయి.

### రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకంను

# ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొలి సమయం రాయపర్తి ఏప్రిల్01**
రాయపర్తి మండల కేంద్రంలో ఈ పథకాన్ని ప్రారంభించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని లబ్ధిదారులకు స్వయంగా సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ పథకం ప్రారంభాన్ని పురస్కరించుకుని రాయపర్తి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే గారికి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, పథకం ద్వారా తమ కుటుంబాలకు మేలుచేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.ప్రభుత్వ సంక్షేమ పథకాలు సామాన్య ప్రజలకు మేలు కలిగించేలా రూపుదిద్దుకోవాలి. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించేందుకు ఉచిత సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చాం. ఈ పథకం ద్వారా లబ్ధిదారులు నెలకు సరిపడా నాణ్యమైన బియ్యం ఉచితంగా పొందగలుగుతారు. లాభదాయకంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. బియ్యం సరఫరాలో ఎటువంటి లోపాలు లేకుండా, ప్రతి అర్హ వ్యక్తికి నాణ్యమైన ధాన్యం అందేలా పర్యవేక్షణ జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అడిషినల్ కలెక్టర్ సంధ్యారాణి, ఎమ్మార్వో, ఎంపీడీఓ, రాయపర్తి మండల నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఈ పథకం నిరుపేదల కుటుంబలకు ఒక వరం

### ఎమ్మెల్యే డా మురళీ నాయక్



**తొలి సమయం మహబూబాబాద్ ఏప్రిల్ 1:**
గూడూరు మండలం కేంద్రాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్, ప్రారంభించారు. అనంతరం గూడూరు మండలానికి సంబందించిన (146) మంది లబ్ధిదారులకు రూ 14,616,936 విలువ గల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చెక్కులను లబ్దిదారులకు అందజేసిన ఎమ్మెల్యే డా.మురళీ నాయక్, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పథకం నిరుపేదలకు ఒక వరమ్మన్నారు.ఏ ప్రభుత్వాలున్నా ఈ సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేరు. నియోజకవర్గంలో గూడూరు మండలంలో 30,865 మంది ప్రజలకు ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం అందించనున్నట్లు తెలిపారు. ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం. పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించాం. పేదలు దొడ్డు బియ్యం తినలేరు.పీడీఎస్ బియ్యాన్ని మిల్లర్లు, దళారులు సైక్లింగ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతి పేదవారి ఇంట ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో, పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించాం. ఈ గడ్డ మీద నుంచి ప్రారంభించిన పథకాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా పకడ్బందీగా అమలు చేసి పేదవారికి అండగా ఉంటాం. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, మేనేజర్ కృష్ణవేణి అధికారులు, ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డిపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కపై కేసు నమోదు చేయాలి

### కాంగ్రెస్ అంటే ప్రజాపాలన కాదు పీడించే పాలన..

### బిఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, ఇన్చార్జ్ శ్రీమతి హరిప్రియ నాయక్

**తొలిసమయం, ఇల్లందు.ఏప్రిల్ 01.భద్రాద్రి కొత్తగూడెం.**
2023 తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆనాడు కాంగ్రెస్ పార్టీ పిసిసి ప్రెసిడెంట్ గా ఉన్న రేవంత్ రెడ్డి గారు గద్దెనెక్కడం కోసం ఆరు గ్యారెంటీలు,420 దొంగ హామీలతో పాటు ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన 13 అంశాలను ప్రభుత్వం ఏర్పడ్డాక వాటిని విస్మరించి రాష్ట్ర ప్రజలను మోసం చేయడం పట్ల ఈరోజు ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మరియు ఇన్చార్జ్ శ్రీమతి హరిప్రియ నాయక్ గారు భారత రాష్ట్ర సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ గారు ఇల్లందు నియోజకవర్గ కేంద్రమైన ఇల్లందు పట్టణం నందు భారత రాష్ట్ర సమితి ఇల్లందు పట్టణ మరియు మండల పార్టీ శ్రేణులతో కలిసి తెలంగాణ తల్లి చౌరస్తా నుండి ఇల్లందు పోలీస్ స్టేషన్ వరకు కాళీ బాటన వెళ్లి ఇల్లందు పోలీస్ స్టేషన్ నందు ప్రజలను వంచించి



మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి మీద ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ పిటిషన్ సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ గారు మరియు %దీ=వా% పార్టీ వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ గారు మాట్లాడుతూ..... ప్రజలకు ఇస్తానన్న హామీలు నెరవేర్చకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి ప్రభుత్వం ఏర్పడి దాదాపుగా 15 నెలల సమయం గడుస్తున్న కూడా హామీలు అమలు చేయడంలో విఫలం కావడమే కాకుండా అసెంబ్లీ సాక్షిగా హామీలు అమలు చేయలేమంటూ చేతులెత్తేసిన మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని పూర్తిగా ఖండిస్తున్నామని అన్నారు. నేడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఎమర్జెన్సీని తలపించేలా ఇందిరమ్మ పాలన కళ్లకు కట్టినట్టుగా కనిపిస్తుందని ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడితే కేసులతో పబ్బం గడుపుతున్నారని ఎప్పటికప్పుడు ఈ 15 నెలల సమయంలో కేవలం డైవర్ట్ రాజకీయాలకే రేవంత్ ప్రభుత్వం పనిచేసింది తప్ప రాష్ట్రంలోని ఏ ఒక్క రంగాన్ని కూడా ఈ మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకున్నది లేదు అని రాష్ట్రంలో సంబంధం వారు కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలకు ఆకర్షితులై ఓటు వేసి నేడు పశ్చాత్తాప పడుతున్నారని అన్నారు. ఆనాడు ఇంటింటికి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే ప్రతి ఒక్క గ్యారెంటీన్ అమలు చేస్తామని గ్యారెంటీ కార్డులు పంచిన ప్రభుత్వానికి నేడు ప్రజలలో గ్యారెంటీ లేకుండా పోయిందని ఇది పూర్తిగా ప్రభుత్వ విఫలమని సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఎద్దేవా చేశారు. ఆనాడు ఎన్నికల్లో కచ్చితంగా హామీలను నెరవేరుస్తామని ప్రమాణాలు చేసి నేడు గద్దెనెక్కిన తర్వాత హామీలు చేయలేమని ప్రజల్ని మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి మీద డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మరి ఆనాడు తొలి ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ గారు కల్యాణ లక్ష్మి రైతుబంధు వంటి పథకాలను ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినప్పటికీ రాష్ట్ర ప్రజల కోసం ఈ రెండు పథకాలను అమలు చేశారని కానీ అందుకు భిన్నంగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన వారు ఇంటింటికి తిరిగి పంచిన గ్యారెంటీ కార్డులోని హామీలను కూడా నెరవేర్చలేని పరిస్థితిలో ఉండడమే కాకుండా ఇటు అభివృద్ధిలోనూ అటు సంక్షేమంలోనూ పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం దివాలా తీసింది అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమ సీనియర్ నాయకులు సిలివెరి సత్యనారాయణ,లకావత్ దేవిలాల్ నాయక్,11వార్డు మాజీ కౌన్సిలర్ జె కె శ్రీను,ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్ రావు,ఇల్లందు మండలం అధ్యక్షుడు శీలం రమేష్, మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక,ఇల్లందు మండలం ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీర భావసింగ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ దాసం ప్రమోద్,ఇల్లందు పట్టణ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి నెమలి లక్ష్మి, ప్రధాన కార్యదర్శి కొక్కు సరిత, ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, గిన్నారపు రాజేష్, సా త్తాల హరి కృష్ణ, రాచపల్లి శీను, సర్దార్ పాషా, నారపాక వసంతరావు, చాంద్ పాషా, లలిత్ కుమార్ పాసి,ఆదూరి రవి, కాసాని హరిప్రసాద్ యాదవ్, సనా రాజేష్, ఈదుల ముత్తయ్య, సంద ప్రవీణ్, గడ్డి శ్రీను,పరికపెల్లి శీను, వార రమేష్, కందుల రఘువీరా రెడ్డి, మలుగుండు ఉపేందర్, సుందరగిరి శీను, ఇల్లందు మండల యువజన నాయకులు నీలం రాజశేఖర్ భూక్య సురేష్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఘాజి,పూదూరి లక్ష్మీనారాయణ, బోలా గోపి, నెమలి నిఖిల్, మునిగంటి శివ, రామ్ లాల్ పాసి, ఇల్లందు మున్సిపాలిటీ మాజీ వార్డ్ కౌన్సిలర్లు, ఎలమందల వీణ, తోట లలిత శారద, సిలివేరి అనిత, ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షురాలు, కడగల నారాయణమ్మ, మదర్బి, మహబూబి, మైసూర్, సరోజ, ఆంజనేయులు మంగీలాల్ ఆయిల్ నారాయణ సమ్మయ్య భూక్యా హుస్సేన్ బానోతు భద్రం బోడ రమేష్ అజ్మీర కవిత నువ్వావత్ లస్కర్ అజ్మీర రాందాస్ భూక్యా నందు ధరావత రమేష్ బానోత్ రమేష్ ఆంజనేయులు బోడ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్



**తొలి సమయం దంతాలపల్లి ఏప్రిల్ 1**
దంతాలపల్లి మండలం రామవరం గ్రామంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు శ్రీ డా. రాంచంద్రునాయక్ సహకారంతో దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏం సి వైస్ చైర్మన్ బట్టు నాయక్ సీఎం ఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశాడు. రామవరం గ్రామంలో పగిడిపల్లి నవీన్ %వా/రా% ఆనంద్ =15000 చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దంతాలపల్లి మండల మాజీ ఎంపిటిసి నెమ్మది యాకన్న లి గ్రామ పార్టీ అధ్యక్షులు . దైద వెంకన్న. కృష్ణ .కిరణ్. స్వామి. దేవ స్వామి .వెంకన్న. వెంకన్న. ప్రతాప్.సంపత్. గణేష్ తదితరులున పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకం ప్రారంభం

### మండల పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్

**తొలి సమయం దంతాలపల్లి ఏప్రిల్ 1**



దంతాలపల్లి మండల కేంద్రంలో గుట్టారెడ్డి రేషన్ దుకాణంలో సన్న బియ్యం పథకం దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్ ప్రారంభించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు తాసిల్దార్ కె చంద్ర రాజశేఖర్, డైరెక్ట్ వాసు. పిఎసిఎస్ చైర్మన్ సంపెట రాము గౌడ్. జిల్లా నాయకులు.లింగారెడ్డి కొమ్మినేని రవీందర్. మండల యూత్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్.. మండల నాయకులు మాజీ ఎంపీటీసీ నెమ్మది యాకన్న.తండా రాములు.పొన్నెటి బాలాజీ.ఓలాద్రి రమేష్ రెడ్డి....వెంకటానారయణ.. వెలిశాల శంకర్. మోహన్. మండల యూత్ ఉపాధ్యక్షులు బెల్లి సంపత్.. గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్లు శ్రీనివాసరెడ్డి. మహేష్. వీరన్న సందీప్.సాయి. సంపత్.నవీన్. అజయ్.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత సన్న బియ్యం పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి




**తొలి సమయం తొర్రూరు ఏప్రిల్ 01**
తొర్రూరు మండలంలోని నాంచారి మదూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకంను ప్రజలకు అందించేందుకు తొర్రూరు మండలంలోని నాంచారి మదూరు గ్రామంలో ఈ పథకాన్ని ప్రారంభించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి లబ్ధిదారులకు స్వయంగా బియ్యం ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తీసుకువస్తున్నాం. అందులో భాగంగా, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వచ్చింది. రైతుల కష్టానికి సరైన గౌరవం కల్పించడంతో పాటు, పేద ప్రజలు ఆకలికి గురికాకుండా పోషకాహారాన్ని అందించడమే ఈ పథక ప్రధాన ఉద్దేశ్యం. ప్రభుత్వ పథకాల ఫలాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా నా వంతు కృషి చేస్తాను. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ పథకం సజావుగా అమలు కావాల్సిందిగా అధికారులను ఆదేశిస్తున్నాను. బియ్యం పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అక్రమాలు సహించేది లేదు. ప్రజలే పథక విజయానికి వంతుగా ఉండాలి. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, మండల నాయకులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

## అకారణంగా విద్యార్థి సంఘ నాయకులను

# నిర్బంధించడం హేయమైన చర్య

**తొలిసమయం, ఇల్లందు. ఏప్రిల్ 01.భద్రాద్రికొత్తగూడెం**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ ఎలాంటి కారణాలు లేకుండానే పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, పి డి యస్ యూ జిల్లా నేతలు బానోత్ నరేందర్,మునిగల శివప్రశాంత్,ఎ.పార్థసాథి లతో పాటు ఇతర విద్యార్థి సంఘ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం హెయమైన చర్య అని పి డి యస్ యూ ఇల్లందు పట్టణ అధ్యక్షులు బి.సాయి,పట్టణ నాయకులు అబ్దుల్ గని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగానే నేడు ప్రజాపాలనంటూ ఊదరగొడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడతానంటూ ప్రగాల్భాలు పలికిన రేవంత్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత తన నిజస్వరూపం బట్టబయలు అవుతుందని వారు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సంఘ నాయకుల ఇండ్లకు అర్ధరాత్రి సమయంలో వెళ్లి భయభ్రాంతులకు గురిజేస్తూ అనేకమందిని తెల్లవారుజామునే పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లడం ప్రజాపాలన ఎట్లా? అవుతుందని వారు ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉస్మానియా యూనివర్సిటీలో ధర్నాలు,ప్రదర్శనలు, నినాదాలు చేయరాదని అప్రజాస్వామికమైన సర్కులర్ తో ఆంక్షలు విధించడం, మరోపక్క హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ఆక్రమించుకొని కార్పొరేట్ సంస్థలకు దార దత్తాం చేసేందుకు యూనివర్సిటీ విద్యార్థులపై నిర్బంధాన్ని ప్రయోగించి మాట్లాడకుండా గొంతులు నొక్కేస్తున్న క్రమంలో విశ్వవిద్యాలయాల విద్యార్థులకు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సంఘాల మద్దతు లభిస్తుందనే భయంతోనే ఈ విధమైనటువంటి చర్యలకు పూనుకుంటున్నారని వారు తెలిపారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి సర్కార్ నియంతృత్వ పోకడలను మానుకొని ఓయూ, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలలో నిర్బంధ ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

### చలివేంద్రాన్ని ప్రారంభించిన

## ఎమ్మెల్యే కోరం కనకయ్య



**తొలిసమయం, ఇల్లందు.ఏప్రిల్,01. భద్రాద్రి కొత్తగూడెం.**

పట్టణంలోని స్థానిక జగదంబ సెంటర్ లో గల ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు షాపు వద్ద ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి చలివేంద్రాన్ని ఇల్లందు నియోజవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతూ ఉన్నందున ప్రజల దాహం తీర్చేందుకు ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు ప్రజలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మండల, యువజన సంఘం అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, నరేంద్రుల అను, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, కండె రమేష్,చందా భద్రం, సుబ్బారావు, దివ్వెల నాగేశ్వరరావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు భోనగిరి రవి కిరణ్, సత్య ఒదర్, నాగరాజు, ఉపేందర్ నాథ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ భూములు బడా కార్పొరేట్ శక్తుల కోసం

## అమ్ముకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**తొలిసమయం, ఇల్లందు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఏప్రిల్, 01.**



హైదరాబాద్ లోని **HCU** యూనివర్సిటీకి చెందిన ప్రభుత్వ భూములని అమ్ముకోవడన్ని నిరసిస్తూ శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని, ఉద్యమం కి మద్దత్తు గా ఉన్న PDSU నాయకులని రాష్ట్ర వ్యాప్తంగా అరెస్ట్ చేయడాన్ని ప్రగతిశీల యువజన సంఘం **PYL** రాష్ట్ర నాయకుడు మోతిలాల్, జిల్లా నాయకులు రావూరి ఉపేందర్ లు తీవ్రంగా ఖండిచాడు.స్థానికంగా ఇల్లందు కార్యాలయం లో ఏర్పాటు చేసినసమావేశంలో మోతిలాల్, ఉపేందర్లు మాట్లాడుతూభద్రాద్రి కొత్తగూడెం జిల్లా PDSU అధ్యక్షుడు భూక్యా శ్యామ్ ని పోలారం లో అక్రమంగా అరెస్ట్ చేసి కాచానపల్లి పోలీస్ స్టేషన్ లకి తరలించడాన్ని తీవ్రంగా ఖండిస్తుందని, వెంటనే విడుదల చేయాలనీ, భూములని వేలం వెంటనే ఆపాలని ప్రభుత్వం ని డిమాండ్ చేసినారు.

## అమిత్ షా వ్యవహారాన్ని గల్లీ గల్లీకి తీసుకెళ్తా

**ఎండి గౌస్ మోహినుద్దీన్**

**జై బాపు, జై భీమ్, జై సంవిధాన్**

**మండల కోఆర్డినేటర్లను నియమించిన డీసీసీ పొదెం వీరయ్య**

**తొలిసమయం, కొత్తగూడెం, ఏప్రిల్ 01:**



జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కొత్తగూడెం కో-ఆర్డినేటర్ గా ఎండి గౌస్ మోహినుద్దీన్ ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను "అవమానించేలా" పార్లమెంటులో చేసిన వ్యాఖ్యలకు హెూంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని ఒత్తిడి చేస్తూ కాంగ్రెస్ కేంద్ర పెద్దలు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రకటించిన సందర్భంగా కొత్తగూడెం పట్టణంలోని ప్రతి వీధికి తీసుకువెళ్లడానికి తాను కృషి చేస్తానని గౌస్ తెలిపారు.

## తెలంగాణ భాస్కెట్ బాల్ అసోసియేషన్‌కు ఎన్నికలు

**– రాష్ట్ర ఉపాధ్యక్షులుగా డా.ఉదారి చంద్రమోహన్ గౌడ్ ఎన్నిక**

**మంచిర్యాల, ఏప్రిల్ 01**

తెలంగాణ బాస్కెట్ బాల్ అసోసియేషన్ కు మంగళవారం ఎన్నికలు నిర్వహించారు. హైదరాబాద్ లోని గచ్చిబౌలి నందు గల హెూటల్ క్లేరియన్ లో హై కోర్ట్ జస్టిస్ పి.నవీన్ రావు రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించగా ఎన్నికల ప్రక్రియ సజావుగా చేపట్టారు. ఈ అసోసియేషన్ ఎన్నికలకు రాష్ట్రంలో ఉన్న ఉమ్మడి 10 జిల్లాల నుండి 20 మంది ఓటర్లు పాల్గొన్నారు. పారదర్శకంగా జరిగిన ఎన్నికల్లో మంచిర్యాల జిల్లాకు చెందిన డాక్టర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్ 20/20 ఓట్ల మెజారిటీతో రాష్ట్ర ఉపాధ్యక్షునిగా గెలుపొందారు. అదేవిధంగా రాష్ట్ర అసోసియేట్ సెక్రటరిగా సుకుమార్ ఫ్రాన్సిస్ గెలుపొందారు.తమ గెలుపుకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, సెక్రటరీ పృద్వీశ్వర్ రెడ్డిలకు, వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో గ్రామీణ ప్రాంతాలలో సైతం బాస్కెట్ బాల్ గేమ్ అభివృద్ధికి దోహదపడతారని నూతన బాస్కెట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉదారి చంద్రమోహన్ గౌడ్ తెలిపారు.

## పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేకూరుస్తాం

**కాంగ్రెస్ నాయకులు**

**లక్షెట్టిపేట ఏప్రిల్01**

లక్షెట్టిపేట్ మున్సిపాలిటీ 13వ వార్డు లో మంగళవారం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సన్న బియ్యం కార్యక్రమం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సురేఖ ఆదేశానుసారం ఈరోజు 13వ వార్డులో కాంగ్రెస్ నాయకులు రిబ్బన్ కట్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభించారు. రాబోయే రోజులలో పేద ప్రజలకు అందుబాటులోకి మరిన్ని పథకాలు తెచ్చి రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేకూరుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు సయ్యద్ హాజీ , పట్టణ అధ్యక్షుడు ఆరిఫ్, ఫ్లోర్ లీడర్ చెల్లా నాగభూషణం, డిసిసి ఉపాధ్యక్షుడు చింతల అశోక్, మైనారిటీ నాయకులు సయ్యద్ హఫీజ్, రామ్ దేని పెద్ద వెంకటేష్, చిన్న వెంకటేష్, వెంకట్ స్వామి, సత్యం, బిలాల్, సిద్దిక్, మధు, ఇక్బాల్, అక్బర్, సులేమాన్ పాల్గొన్నారు.

## లాంచనంగా సన్న బియ్యం పథకం ప్రారంభం




**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 01**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకాన్ని మంగళవారం పట్టణంలో కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. స్థానిక శివాజీ నగర్, జ్యోతి నగర్, అమరవాది గ్రామంలో ఉన్నటువంటి రేషన్ దుకాణాల్లో లబ్ధిదారులకు సన్న బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి పేదవాడు కడుపునిండా తినాలన్న నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందజేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. కాగా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్నబియ్యం పథకాన్ని ప్రభుత్వ అధికారులు, లేదా ప్రజా ప్రతినిధులు లాంచనంగా ప్రారంభించాల్సింది పోయి కాంగ్రెస్ నాయకులు ప్రారంభిం చడం ఏమిటని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## డబ్ల్యూజేఐలో చేరిన ఎల్కతుర్తి మండల జర్నలిస్టులు





**తొలి సమయం హన్మకొండ ఏప్రిల్ 1:**

హనుమకొండ జిల్లా ఎల్క తుర్తి మండల కేంద్రానికి చెందిన పలువురు డబ్ల్యూజే ఐ( వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా ) చేరారు ఆ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కర్ణాకర్ ఈ ఓ ప్రెస్ నోట్ ద్వారా తెలియ జేశారు సందర్భంగా వారికి రాష్ట్ర జిల్లా నాయకులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరి కరుణాకర్ కార్యదర్శిలు శివరాత్రి ప్రమోద్ కుమార్ నారా సుబ్రహ్మణ్యేశ్వర రావు గ్రేటర్ వరంగల్ అధ్యక్షుడు పీ శరత్ కుమార్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు యాంసాని శ్రీనివాస్ యూనియన్ నాయకులు దారం జగన్నాథరెడ్డి పాల్గొన్నారు.

### ఉచిత సన్న బియ్యం కార్యక్రమాన్ని

## ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొలి సమయం కొడకండ్ల ఏప్రిల్01**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తీసుకువస్తున్నాం. అందులో భాగంగా, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వచ్చింది" అని తెలిపారు. అనంతరం, ఎమ్మెల్యే గ్రామ ప్రజలతో మాట్లాడి, వారి సమస్యలను ఆలకించి, పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, మండల నాయకులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కురవి లో సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**తొలి సమయం మహబూబాబాద్ ఏప్రిల్ 1:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన నేపథ్యంలో జిల్లాలో కురవి మండలం లో పంపిణీ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రారంభించి పరిశీలించారు, ఆయన వెంట స్థానిక తాసిల్దార్ సునీల్ రెడ్డి ఉన్నారు.

## సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిన కురవి మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్



**తొలి సమయం కురవి ఏప్రిల్ 1:**

కురవి మండలకేంద్రంలో సన్నబియ్యం పంపిణీని కురవి మండలం కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వీర భద్రం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి ప్రజలకు సంక్షేమ పథకాలు నేరుగా అందించడంగా ధ్యేయంగా పనిచేస్తుంది అన్నారు.కొంచెం ప్రజలు సహనం తో సమన్వయం పాటించి సహకరించాలాన్నారు.సన్నబియ్యం పంపిణీ చెయ్యడం లో ప్రజలపట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న దృక్పదాన్ని, అంకిత బావాన్ని తెలియజేస్తుంది అన్నారు ఈ కార్యక్రమం లో తహసిల్దార్ సునీల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు.

